

# ఉపేక్షిత

సుశీలని చూచినప్పుడల్లా ఎందుచేతనో నా మనస్సు ఊరికే పీక్కుపోతూ ఉంటుంది. మంచునిండిన పొదలలో జలజలలాడే జోడు కుందేళ్ళలాంటి ఆమె నేత్రాలలో నిరాశా జ్యోతులు ఆరిపోతూన్నట్టు కనిపిస్తాయి. ఎప్పుడూ ఏదో చెప్పరాని బాధ అనుభవిస్తూన్నట్టే ఉంటుంది. అప్పుడప్పుడే అస్తమిస్తూన్న యౌవనఛాయలు ఆమె తీరని హృదయం లోంచి చూచాయగా తొంగి చూస్తోంటాయి. అప్పుడనుకొంటాను ఆమె జీవితం అలా అంతరించిపోవలసిందేనా! అని. ఆమెను తమ యింటి లోనే మగ్గబెట్టుకుని చూస్తూ తల్లిదండ్రులు ఎలా ఊరుకోగలిగారని.

వాళ్లు మాత్రం ఏం చేస్తారు! కొంతవరకు ఉపేక్ష చేసిన మాట నిజమే అయినా, కామశాస్త్రి గారి ప్రయత్నలోపం మాత్రం ఏమీ లేదు. శాస్త్రి గారు సనాతన ధర్మపరాయణుడూ అయినింట జన్మించిన వాడున్నూ. ఆ గ్రామం మొత్తంమీద అందరికీ తాను చెప్పేవాడేగాని ఒకరిచేత చెప్పించుకొనేవాడు గాడు. ఊళ్లోని వారంతా ఆయనను చూచి జాలిపడేవారేగాని పేరుపెట్టే వారు లేరు. అక్కడికీ ఉండబట్టలేక సుబ్బన్న కదలేశాడు. 'ఏమండీ! శాస్త్రిగారూ! మన సుశీలమ్మగారిని అలాగే వదిలేశారేంటండీ? అప్పుడే ఇరవై సంవత్సరాలు దాటాయను కొంటాను. పాపం ఆ అమ్మ బతుకు అల్లా కడి గుడ్డల్లో తగులడి పోవల్సిందేనా?......' అని.

'ఏం చెయ్యమన్నావు? బావా! నీ కళ్లతో చూస్తూకూడా నువ్వే అలాగంటే ఇంకెలాగ? రెండుమూడు సంబంధాలకు నువ్వుకూడా వచ్చావాయెను. పరిస్థితులన్నీ బాగా తెలుసును. చూస్తూ చూస్తూ చేతులారా ఎల్లా గోతులో దింపమన్నావు బావా? నా స్తోమతు నువ్వెరగనిదా?' అంటూ కంటతుంటికే ఒకటే ధార.

* * *

మొదటిరోజుల్లో కామశాస్త్రిగారు సంపన్నులు. మంచి హోదాగా బ్రతికినవారు. పెద్దపిల్లకు మూడువేలు కట్నం యిచ్చి అవునన్న సంబంధం చేశారు. అంత విచ్చలవిడిగా డబ్బు కోసం వెనకా ముందు చూడకుండా వివాహం చేసిన మరో పెద్దమనిషి ఆ ఊరు మొత్తంమీదే లేడు. ఆ చేత ఈ చేత ఎక్కడపడితే అక్కడ తలచుకొంటే చాలు డబ్బు వచ్చి పడిపోయేది. అప్పటికి ఒక్కతే ఆడపిల్ల ఒక పిల్లాడూనూ.

శాస్త్రిగారికి పట్టుదల ఎక్కువ. ఆ ఊరి సహకార పరపతి సంఘానికి శాస్త్రిగారిని ప్రెసిడెంటుగా ఎన్నుకొన్నారు పెద్దలంతా కలిసి. దానికి ఒక ఇనప్పెట్టె, ఒక కుర్చీ వగైరా కావాలని తీర్మానం పెట్టారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల వల్ల అవన్నీ ఇప్పుడు వద్దన్నారుట మెంబర్లంతా కలిసి. ఆయన మాట పరపతిని నిలబెట్టుకోటం కోసం వాటన్నిటినీ తానే కొని సంఘానికి ఉచితంగా ఇచ్చేశారట. అప్పుడు గ్రామం లోని చిన్నలు పెద్దలు అంతా ముక్కుమీద

ఎ. సీతారాం

ఆచరణలో, యీ సంఘము మనము వూహి స్తున్నంత రాజకీయ నిరపేక్షముగా వుంటుందా అన్న ప్రశ్న రావచ్చు. ఈ సంఘపు ఎన్నికల అప్పుడు ఏదో ఒక రాజకీయ దృక్పథమునను చెందిన వ్యక్తులు మెజారిటీగా రావచ్చుగదా. అప్పుడు వారి పలుకుబడికి యీ సంఘము లొంగి పోవచ్చుగదా అన్న సందేహ ముండవచ్చు. కాని యిట్టి పరిస్థితు లేర్పడకుండా ముందు నుంచే జాగ్రత్త పడాలి. ఈ సంఘపు వేదిక నుండి రాజకీయ ప్రచారము చేయుటలు నిషే ధింపబడాలి. ఏ రాజకీయపు పార్టీ కార్యక్రమా న్నయినా అమలులో పెట్టేందుకు ఈ సంఘాలు పూనుకోకూడదు. అంతమాత్రంచే రాజకీయ విషయములపై చర్చలు జరుపకూడదని కాదు. చర్చ లన్నిదృక్పథములనుండీ జరిగినప్పటికీ, కార్యాచరణలో, దైనందిన రాజకీయ కార్య క్రమము లమలుపరచుటకు ఏ పార్టీకి యీ సంఘము సహాయపడగూడదు. ఇలాంటి స్వేచ్ఛా యుతమైన వాతావరణము సృష్టించలేకపోతే, యీ సంఘపు ప్రధానాశయమే దెబ్బతింటుంది.

ఇక ఏ పార్టీకిగాని, విద్యార్థులతోనూ, యీ సంఘముతోను, యీ విధమైన సంబంధముం టుంది! ఉదాహరణకు సోషలిస్టు పార్టీ ఉన్నదను కోండి. దాని ఆశయములలో నమ్మకము కుదిరి, ఆ ఆశయముల కనుగుణమైన సమాజము నిర్మిం చుటకుద్యమించు విద్యార్థులు 'సోషలిస్టు గ్రూప్పు'ల నేర్పాటు చేసుకొని, వాటిలో ప్రత్యే కముగా యీ విషయ చర్చలు జరుపుకొని, తమకు తోచిన పలపాల నివ్వవచ్చు. వారు విద్యార్థులుగా వున్నప్పటికీ, వారి విజ్ఞానంతో పార్టీ విధానాన్ని అవసరమైన మార్పులతో రూపొందించటానికి వారు కారణ భూతులు కావచ్చు. ఇక వీరు 'జాతీయ విద్యార్థి సంఘ' సభ్యులుగా, తమ విద్యార్థి సమస్యలను తిలకిస్తారు. ఆ సంఘ కార్యకలాపాలలో వారు 'సోషలిస్టు'లుగా గాక విద్యార్థి లోకములోని సభ్యులుగా ప్రవర్తిస్తారు. వారిసందరినీ ఎదు ర్కొనే సమస్యలలో సమైక్యతతో కృషి చేస్తారు. దేశమంతటినీ ఏ విధమైన ప్రమాద మెదుర్కొన్నా, వారి సమైక్యశక్తితో, దాన్ని నివారించేందుకు అవిరళమైన కృషిచేస్తారు. ఈ సంఘ కార్యకలాపాలలో వుపాధ్యాయులూ. విద్యార్థులూ సమానహోదాలో ప్రవర్తిస్తారు సంపూర్ణమైన స్వేచ్ఛావాతావరణంలోనే వీరం దరూ మసలుతారు. వైజ్ఞానిక కార్యక్రమము లేర్పాటుచెయ్యటంలో, ప్రదర్శనములిప్పించు టలో ఉపన్యాసములునిర్ణయించటంలో, సంఘ సభ్యులందరూ కలిసి కృషి చేస్తారు. ఇప్పుడున్న అసహనము, ఈర్ష్య సమూలంగా నాశనంచేసి, ప్రేమా నురాగములతోకూడిన స్వేచ్ఛా వాతావర ణముసృష్టిస్తారు. ఇదిజరుగబోవునని ఇది ఆశయమే కావచ్చు. ఇట్టి ఆశయాన్ని సఫలమొనర్చుటలో దేశహితాభిలాషులందరూ పూని పని చెయ్యాల్సి వుంది. ఆదర్శప్రాయంగా దేశంలోని బలమైన రెండు పార్టీలకు చెందిన పండిత నెహ్రూ, శ్రీ జయప్రకాశ్ లిద్దరూవచ్చి, యీ సంఘపు ప్రారంభోత్సవంలో పాల్గొనటంతో, సరియైన పునాది వేశారు. దీని స్వరూపాన్ని విద్యార్థు లందరూ పూర్తిగా ఆకళింపుచేసుకొని, తమ కర్తవ్యమును నిర్వహించాల్సి వుంది. ఇంతవరకూ వున్న అనవసర అనుమానాలను రద్దుచేసుకొని, విద్యాలయాధికారులు తమ సర్వసహాయము లను యీ సంస్థ కందించవలసి వుంది. ఇట్టి సహాయ సంపదలతో అచిరకాలములో బలమైన 'జాతీయ విద్యార్థిసంఘ' మేర్పడు తుందని ఆశిద్దాం.




భార్య: ఎక్కడికండోయ్! అది పట్టుకు బయల్దేరారు!
భర్త: ఆఫీసుకి!

వేలం వేసుకొని ఏమి త్యాగం! ఏమి పట్టుదలా! అని ఆశ్చర్యపోయారట.

కామశాస్త్రిగారిలోని ఈదుర్బలత్వం ఆధారంగా తీసుకొని గ్రామంలోని కోర్టుకక్షులన్నీ చేరి మెల్లిగా పిల్లిమీద ఎలకనీ, ఎలకమీద పిల్లినీ ఎక్కించి ఆయన ఆస్తంతా హారతికర్పూరం చేసేశారు. దానికి సాయం దరిద్రుడికి పిల్లలెక్కువ. క్రమేపీ నలుగురు ఆడపిల్లలు, ముగ్గురు మగపిల్లలు పుట్టుకొచ్చారు. దానితో పెనుగాలి దెబ్బతిన్న పక్షిగూడు అయిపోయింది, శాస్త్రిగారి సంసారం. అక్కడికీ పట్టుదలా పౌరుషం గల మనిషిగాబట్టి ఉన్నదానిలో అంతో ఇంతో పోగుచేసి ఇంకో ఇద్దరు పిల్లలకు వివాహం చేశారు. ఇంకా ఒకటి రెండు ఎకరాలు మిగిలినా మగ పిల్లల చదువులకు, చెదపురుగుల్లాగ పీల్చి పిప్పి చేసే అల్లుళ్ళకు, కూతుళ్ళకు అంతరించిపోయింది.

* * *

ఓరోజున సుశీ బుగ్గన చెయ్యి ఆనించుకొని ఆరితేరిన ముప్పైయేళ్ళ ముత్తయిదువలా దీర్ఘాలోచనలో అరుగుమీద కూర్చుంది. సుశీలోని పూర్వపు అందం ఇప్పుడేమీ కనుపించడంలేదు. తగిన పోషణ లేక రానురాను మొరటు బారిపోయింది పిల్ల. గాలిలో తూనీగలా తేలిపోయే సుశీ ఇప్పుడు అడుగుకేసి అడుగు బెట్టలేదు. ఎప్పుడూ ఏదో విచారమే, ఏదో ఆలోచనే. ప్రకృతిలోని కష్టాలన్నీ రాశిపోసిన శోక మూర్తిలా గోచరిస్తోంది. ఇదంతా చూసి కర్మ అనుకున్నాను. ఈడేరకుండానే పెళ్లి చేసేద్దామని దేశమంతా గాలించేశారు శాస్త్రిగారు. ప్రతి కాలేజీదగ్గర, హైస్కూలుదగ్గర శాస్త్రిగారే. ఎందుకు వచ్చారా శాస్త్రిగారంటే పెళ్ళి సంబంధంకోసమే! ఆయన నోటమ్మట ఏమాటలు వచ్చినా పెళ్ళికొడుకుల మాటలే ఎవరైనా కుర్రవాడంటూ కనుపిస్తే వాని అడ్రసు రాసుకోడం వారింటికి వెళ్లి అది విఫలమైతే మరో గ్రామం వెళ్లడం. ఇలా శాస్త్రిగారు సేకరించిన పెళ్లికొడుకుల జాబితాతో ఒక పెద్ద గ్రంథం తయారు చేయవచ్చు.

'ఆ సంబంధం కుదిరిందాండి శాస్త్రిగారు?' అని అడిగితే చాలు 'ఎందుకు కుదురుతుంది? నీకేం పిచ్చేమిటి నాయనా! ఈ రోజుల్లో కాస్త రెండు చెవులమధ్య తలకాయ సరిగ్గా ఉంటేగదా చాలనుకొంటే వాడికి వెయ్యన్నూట పదహార్లు రేటు ముద్దరేసి ఉంటుంది. ఇంకా మళ్ళీ మాట్లాడటానికి వీల్లేదు. దీన్నిబట్టి ఆలోచించుకో. కాస్త రెండుకాళ్ళమీద నిలబడ్డవాడైనా, వెనకాల ఇంత ఉన్నవాడైనా అయినట్టయితే రేటు ఇంకా పెరిగిపోయిందన్న మాట...' అంటూ అంతులేని ఉపన్యాసం. నిజమే ఆ యింటిల్లిపాదీ తిండి కూడా మానుకొని బెంగతో కుమిలేవారు.

* * *

ఆవేళ సాయంత్రం శాస్త్రులుగారింటి దగ్గర చాలా హడావడిగా ఉన్నారు. వీధరుగుమీద చాపలు పరిచున్నాయి. ఎవరికోసమో ఎదురు చూస్తూ ఉన్నారు. శాస్త్రులుగారి భార్య మంగమ్మగారు వచ్చేవారిని ఆహ్వానించడానికై కాళ్లు చేతులు విరగదొక్కుకొంటోంది. అయితే వారికిగాని ఊళ్ళోవాళ్ళకిగాని ఇది కొత్తగాదు. ఏ పెళ్ళివారో పిల్లను చూడటానికి వస్తున్నారు అనుకొన్నాను. వీధిలో నుంచొని చూస్తున్న నన్ను లోపలికి రమ్మని పట్టుబట్టారు మంగమ్మగారు. సుశీ పైకి ఉబికివస్తున్న మనోవ్యథను దిగమింగుతూ వీధి గడపదగ్గర నిలబడి ఉంది. మామూలుగా ఎవరైనా చూడటానికి వచ్చినప్పుడు కట్టుకొనే రిబ్బనంచు ఊదా చీరలోంచి ఆమె బంగారు శరీరకాంతి అతిశయంగా తొంగి చూస్తోంది. నామట్టుకు సుశీని చూచినప్పుడల్లా దివ్యభావాలతో నిండిన అప్సరోభామినిని చూచిన ఆనందం అనుభవిస్తాను. ఆమె బరువైన విశాల నేత్రాల్లో స్వర్గలోకాల్ని చూడగలుగుతాను. ఎడతెరపిలేకుండా సుశీని అలా చూస్తూనే నా జీవిత శేషం గడిపేద్దామని ఉంటుంది. కాని ఏమి చేయగలను? నాకు నోరు రాని రోజుల్లోనే గృహస్థునైపోయాను. కాస్త కళ్లు తెరచి నలుగురినీ సరిగా చూడగలిగేటప్పటికి 'ఇదిగో నీభార్య' అన్నారు మావాళ్లు.

ఇలా సుశీ విగ్రహారాధనలో మునిగితేలేసరికి పెళ్లివారు రానూవచ్చారు వెళ్లనూ వెళ్లారు. పర్యవసానం మామూలే పిల్ల పెద్దదయిపోయిందనుకొన్నారుట.

మరునాడు తెల్లవారుఝామున అప్పుడప్పుడే మత్తుగా మేల్కొంటోంది శశిరేఖ. తూర్పు దిశను అస్పష్టంగా గోచరిస్తున్నాయి తెలి వెలుగులు. తొందర పనిమీద ఊరికి వెళ్ళవలసివచ్చి చెరువుగట్టుకు వచ్చాను. తడిబట్టలతో చంకన బిందెతో అశ్రద్ధగా వేయబడిన వాలు ముడితో శశి ఎదురైంది.

'అదేమిటి శశీ! ఇంత తెల్లవారగట్ట— ఈ చీకట్లో— ఈ తడిబట్టలూ— ఇవీ—' అన్నాను.

'ఏమీ లేదు రామం! నీ వెరగందేముంది? ఈ వేళ మాయింట పితృకార్యం అని తలవాల్చి ఏదో అనంతమైన ఆలోచనల్లో మునకలేసింది. ఎన్నో ఆవేదనలూ, ఆశయాలు ఆమెను ఇలా వంచేశాయి. లేకపోతే తోటివారితో తాను కూడా ఒక గృహిణిగా తలయెత్తుకు తిరిగేదే. తూర్పు తెరల చించుకొని పైకి ఉబుకుతున్న తొలివెలుగుల్లా ఉరకలేస్తోం దామె హృదయం. శశి మనసులో మహానలం రేగుతోందని తెలుసుకొన్నాను. ఆ తడికట్టుళ్ళలోంచి కణకణలాడే నిప్పులు కక్కుతోంది ఆమె అంగ సౌష్ఠవం. ఆమె తనలో తాను దహించుకుపోతోందని నేను గాక మరెవ్వరు గ్రహించగలరు? నా కళ్లవెంబడి నీరు బొటబొట ఆమె పాదాలపై రాలాయి.

'ఇంతకన్న ఏమి చేయగలను శశీ? రోజు రోజూ నీకంటె ఎక్కువగానే, కుమిలిపోతున్నాను. నీ స్థితి స్మృతికి తగిలినప్పుడల్లా నూరు గ్రద్ద లొక్కమారు నాగుండె చీరిపోతూంటాయి. నేటిసంఘం పేర నీలాంటి ఉపేక్షితాంగనలు-ఎందరు బలై పోతున్నారో?'

నిస్పృహ చెందిన హృదయం విప్పి నాముందు పరచింది శశి 'ఇక నాకు పెళ్ళికాదు రామం! బెండకాయ ముదిరినా బ్రహ్మచారి ముదిరినా లాభం లేదంటారు. ఆడదాన్ని- ఇంత కాలం అశ్రద్ధచేయబడినప్పుడు- ఇంక నాకేం పెళ్ళి! ఎవరు వచ్చినా పిల్ల పెద్దది అంటూన్నారు. ఈ ఉపేక్షకంతకీ కారణం మా నాయనమ్మ. రజస్వల కాకుండా చేద్దామని మా నాన్న ఎంత చేతులు కాళ్ళు విరగదొక్కుకొన్నాడనుకొన్నావు. కొన్ని కుదిరిన సంబంధాలే కూలబడిపోయాయి. అడిగిన కట్నాలు ఇవ్వలేక ముందుముందు కాళ్ళు చేతులూ కూడగీసుకొని ఎప్పటికైనా చేయవచ్చును కదా అని ఊరుకున్నారు మావాళ్లు. అంతే అలా అలా ఇంతైంది. 'కానీ రామం!' కళ్లనీళ్లు తుడుచుకొంటూ 'ఈ బూజుపట్టిన పాతసంఘ మర్యాదలు ఆధునాతనంలోకి అడుగు పెట్టలేనంతకాలం— ఆ పాత కట్టుబాట్లు ఉండేనే మంచిది. ఎందుకంటావా? రజస్వలయాక వివాహంచేస్తే ఏకొంప తగులబెడతారనో, కులంలో వెలివేస్తారనో భయం చేత ఎవరో ఒకరు ఏదో ఒకవిధంగా దొరకుతే చాలని పెళ్ళిచేసేవారు. ఇప్పుడో అన్నీ కలిసి వచ్చినప్పుడే సావకాశంగా ఎప్పటికైనా చేయవచ్చుగదా అనే అశ్రద్ధభావం ఏర్పడిపోయింది. పెళ్ళికాని పిల్లలు ఎంతమందున్నారో చూస్తున్నావుగా! ఎన్ని చట్టాలు చేసినా ఎన్ని సిద్ధాంతాలు మార్చినా 'నచాశ్రయంచ శోభంతి కవితా వనితా లతా..' అనే ఆర్యోక్తిలాగే ఆడదాని బ్రతుకు అడుగంటుతూన్నంత కాలం ఏమి లాభం' అంటూ ఆకలిగొన్న ఆడతాచులాగ గిలగిల లాడిపోయింది. అంతవరకూ ఏ మూరుమూలనో అణచిపెట్టబడి ఉన్న ఆవేదన ఒక్కమారుగ ప్రచండ వాతోద్ధూత ప్రళయానలంలా ప్రజ్వలించింది.

'ఔను శశీ! నిన్ను చూస్తున్నకొలది నా మనసు ఎందుకూ చేతగానిదై ఘోరున ఏడుస్తోంది. నీచే ప్రకోపింపబడిన- నా అంతరాంతరాలలోని ఆవేదనా జ్వాలలు— రక్తనాళముల గుండా పొంగి నల్లగా చుట్టలు చుట్టుకొని కళ్ళ వెంబడి పొగలు గ్రక్కుతున్నాయి చూడటం లేదా! నీ వేదనతో, భరించరాని నా మనో వ్యథను కూడ జోడించి- రగిలించి- మసియై పోదాం. నీకు పెళ్ళికాకపోతే స్వాతంత్ర్యంగా జీవించే స్థితి నీకు లేదు. స్వతంత్రించి నీకు తోచినవరుణ్ణి వివాహమాడటానికి నీవు గాని సంఘంలోని పాతబుర్రలు గాని ఒప్పుకోవు. ఇంకా వారి భావాలు పరిపక్వం గాలేదు. ఏదో విధంగా వారిపై వత్తిడి తీసుకురాకపోతే నేటి ముకుళిత హృదయాలు నిశ్చింతగా నిద్రపోతాయి.' అనగలిగాను ఎల్లాగో!

'కాకపోతే పూర్తిగా పాశ్చాత్య పద్ధతైనా ఉండాలి. లేదా పాత పద్ధతైనా ఉండాలి.

అక్కడ పిల్లలకు పెళ్లి చేయాలని బాధ ఉండదు. వారికి పురుషులతో సమానమైన హక్కులుంటాయి. అవసరమైతే వివాహం చేసుకొంటారు లేకపోతే స్వతంత్రంగా జీవనాధారం కలిగి ఉంటారు, మన కర్మగాక! అయితే పెళ్ళి లేకపోతే చావు' అంది సుశీల.

'సుశీ! ఇది మహాకాలవాహిని! అన్ని రంగాల్లోను అంతులేని మార్పులు, విప్లవాలు, వచ్చే సమయం. పాత క్రొత్తల మధ్య తీవ్ర సంఘర్షణ. ఈ మొదతెగని భీషణసంగ్రామంలో మనలాంటి జీవాలు ఎన్ని బలి కావలసివుందో!' అన్నాను ఆపుకోలేని ఉద్రేకంతో.

'ఏమిటో! నిన్నటి పరిస్థితులు- మానేపుండును కెక్కిరించాయి. అంచేత పిచ్చెత్తి ఇలా వాగాను, నీకన్నా మినహాయింపు చెప్పుకోటానికి ఇంకెవరున్నారు రామం... మరి శెలవు' అంటూ నా ఎదుటనుండి సుశీ చిక్కటి జీమూతంలో నడిచి వెళ్లిపోయింది. తాను మోయలేని కారు చీకట్లను నా నెత్తిన గ్రుమ్మరించి పక్కకు తొలగింది పాడు రేకాంత!

# ప్రభుత్వోద్యోగులు: సారస్వత సేవ

తుమ్మలపాటి వెంకట కుటుంబరావు

సాధారణంగా ప్రభుత్వోద్యోగులకు తమ ఉద్యోగ నిర్వహణలో వినా, అన్య వ్యాసంగాలలో పాల్గొనడానికి తీరిక వుండదు. కాని కలముక్కులుగా వుండే తమ ఉద్యోగ భారంనుండి ఏదోవిధంగా కొంత తీరిక కలిగించుకొని, సారస్వత సేవకు పూనుకొనే ప్రభుత్వోద్యోగులు కొందరు లేకపోలేదు. అట్టివారిని ప్రోత్సహించి వారిలోకల సారస్వత సేవాభిలాషను, కళాదేవతోపాసనోత్సుకతను పెంపొందింపచేయడం ప్రభుత్వ కర్తవ్యం.

మద్రాస్ ప్రభుత్వం ఇటీవల చేసిన ఒక ఉత్తరువు ప్రభుత్వోద్యోగుల సారస్వత సేవాభిలాషకు ప్రబల ప్రతిబంధకాలు కలిగిస్తున్నది. ఏదైనా గ్రంథం ప్రకటించదలచిన ప్రభుత్వోద్యోగి తన గ్రంథలిఖిత ప్రతిని ముందుగా ప్రభుత్వానికి పంపాలని, ప్రభుత్వానుమతిలేనిదే గ్రంథప్రకటనకు పూనుకోరాదని, గ్రంథం పై తనకుగల సర్వస్వామ్యాలను రచయిత త్యజించాలని, ప్రచురణకర్తవద్దనుండి ఒకే మొత్తంగా కొంత పారితోషికం మాత్రమే స్వీకరించవచ్చునని మద్రాస్ ప్రభుత్వం ఆ ఉత్తరువులో స్పష్టీకరించింది.

మద్రాస్ ప్రభుత్వం చేసిన ఈ ఉత్తరువు ప్రభుత్వోద్యోగుల సారస్వత సేవపై తీవ్రమైన విధినిషేధాలు విధిస్తున్నది. ఈ ఉత్తరువు సారస్వత సేవాభిలాషులైన ప్రభుత్వోద్యోగులకు గొడ్డలిపెట్టు వంటిది. ప్రతి నిత్యజీవితావశ్యక వస్తువు ధర విపరీతంగా పెరిగిపోయిన నేటి దుర్భరపరిస్థితులలో, ప్రభుత్వోద్యోగుల దైనందిన జీవనవ్యయ భారానికి అనుగుణమైన వేతనాలను తాను ఇవ్వలేకపోగా, అన్యవిధాల ధనార్జనకు వారికి కల అవకాశాలపై ప్రభుత్వం ఈ విధంగా విధినిషేధాలు విధించడం న్యాయం కాదు. గ్రంథంపై తనకు కల సర్వస్వామ్యాలను- పునర్ముద్రణ, గ్రంథ ప్రతుల విక్రయం మున్నగు వాటిని - రచయిత త్యజించాలనడం మరింత అన్యాయం. ఇందువల్ల రచయితకు ఎంతో నష్టం కలుగుతుంది.

మద్రాస్ ప్రభుత్వం తమ ఉద్యోగులపై విధించిన నిషేధాలను తొలగించి, వారిలోకల సారస్వత సేవాభిలాషను ప్రోత్సహించాలి. ఈ విషయంలో ఎన్. జి. ఓల సంఘాలు తీవ్రాందోళనను-అవిరళ కృషిని చేయడం అత్యంతావశ్యకం.